10.6.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 23, విడిప్రతి: రు. 2.00 లు

Regd. No. HNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

నిర్మల వక్కపొడి

నెల్లూరు - 524 002.

చేతితో తాకని శుభ్రత - చవులూరించే రుచి, స్వచ్ఛత!

చేతితో తాకకుండా, పూర్తిగా యంత్రాల సహాయంతో అధునాతన తీరులో తయారౌతున్న నిర్మల వక్కపొడి పదిహేను పైసల పొట్లాలను రచి చూడండి

స్వంత జిల్లాలోనే ఈ పరిస్థితులెదురైతే రాష్ట్రం సంగతేమిటన్న ఆందోళనలో ముఖ్యమంత్రి అనారోగ్యం పాలైనారు!

# గెల్చినా నైరాశ్యం వీడలేదు!

కోర్టులో కేసు ఓడినోడు బహిరంగంగా ఏడిస్తే, గెల్చినోడు ఇంట్లో రహస్యంగా ఏడ్చాడట - ఇలా వుంది రాష్ట్ర రాజకీయ పరిస్థితి. కర్నూలు ఉప ఎన్నికలో స్వల్ప మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ నైరాశ్యంలో మునిగిపోగా, స్వల్ప మెజారిటీతో ఓడినందుకు తెలుగు దేశం మితిమీరిన ఆత్మ విశ్వాసంతో వుంది. కర్నూలు ఫలితం వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి మూడ్ బాగోలేదు. వారం రోజులుగా ఆయన సందర్శకుల్ని కలువలేదు. కర్నూలులో గెలిచామన్న ఆనందం కంటే స్వల్ప మెజారిటీ రావడం ముఖ్యమంత్రిని కలచి వేసింది. సొంత జిల్లా, సొంత నియోజక వర్గం, ముప్పయ్యేళ్ల

**శరీరంలో ముక్కు, పన్ను, గొంతు ఇబ్బంది పెడుతున్నాయి!**

రాజకీయం . కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు- ఇన్నీ వుంటేనే పార్టీ పరిస్థితి అధ్వాన్నంగా వుంది. మరో ఆరు నెలల్లో సాధారణ ఎన్నికలు ముంచు కొస్తుండగా రాష్ట్రంలో పరిస్థితి నానాటికీ దిగదుడుపుగా తయారవుతోందన్న చేదు నిజాన్ని ముఖ్యమంత్రి జీర్ణించుకోలేక పోతున్నారు. దీనికి తోడు గొంతు, ముక్కు, పంటి నొప్పి వంటి శారీరక రుగ్మతలు తోడై ముఖ్యమంత్రిని బాధిస్తున్నాయి. ఈ నెల 10 తేది నుంచి ఢిల్లీలో ప్రారంభమయ్యే ఏఐసిసి సమావేశాలకు ముఖ్యమంత్రి హాజరు కావల్సి వుండగా చికిత్స కోసం మూడు రోజులు ముందుగానే ఢిల్లీ వెళ్లారు. శారీరక బాధలకు మందో, మాకో వేసి నయం చేసుకోవచ్చు; కాని పార్టీ పరిస్థితి ఎట్లా మెరుగు పర్చుకోవాలన్న సమస్య

**రాజకీయంలో జలగం, వైఎస్, జనార్ధన రెడ్డి ఇరకాటంలో పెడుతున్నారు!**

ముఖ్యమంత్రిని వేధిస్తోంది. రాష్ట్రంలో చూస్తే తలో దారిగా వుంది. కాంగ్రెస్‌లో ముఖ్యమైన నాయకులతో ముఖ్యమంత్రికి సఖ్యతలేదు. వైఎస్ ఇంకా కస్సుబుస్సు అంటూనే వున్నారు. జలగం *వారు సమయం కోసం కాచుక్కూర్చున్నారు. జనార్ధన రెడ్డి మౌనంలోని అంతరార్థం అంతు బట్టడం లేదు. శివశంకర్ బహుజన సమాజ్ అంటున్నారు. ఇంకా చిన్నా చితకా నాయకుల సంగతి సరే సరి. పార్టీ అధ్యక్షుడు మజ్జి తొలగింపు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. అధిష్టానం దేవుడు ఎప్పుడు అనుగ్రహిస్తాడో తెలీదు. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ముఖ్యమంత్రి చిక్కుక పోయారు.

# ఎన్టీఆర్ ఇంటిపైన ఎందుకంత ప్రేమ?

తెలుగుదేశం అధికారంలో వుండగా కాంగ్రెస్ వాళ్లు పడ్డ కష్టాలు అన్ని ఇన్నీ కావు. ప్రతిపక్షంలో వుండి ఎన్టీఆర్ దుశ్చర్యలను ఉతికి ఆరవేసిన కాంగియులు ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఎన్టీఆర్‌కు లాభం చేకూర్చడానికి నానా తిప్పలు పడటం ఆశ్చర్యంగా వుంది. రామారావుకు లక్షలాది రూపాయలు " దోచి" పెట్టడానికి



రోడ్డులోకి పొడుచు కొని వచ్చినట్లు కడుతున్న బంజారాహిల్స్‌లోని ఎన్టీఆర్ వివాదాస్పద భవంతి

రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా ఎన్నో మినహాయింపులు ఇచ్చేస్తోంది. రాష్ట్రాధినేత, ప్రతిపక్ష నాయకుడు బయట ఎంత తిట్టుకున్నా " అసలు విషయా" నికి వచ్చేసరికి వారి మధ్య స్నేహం చిగురించి మారాకు వేస్తోంది. మంత్రులు వద్దని వారించినా వినకుండా ఎన్టీఆర్ పట్ల ' ప్రభుత్వ పెద్దాయన' అంత ఉదారంగా వ్యవహరించడానికి కారణం ఏమిటి ?

ఎన్టీఆర్ ఇంటిగుట్టును మొట్టమొదట ' జమీన్‌రైతు' బట్టబయలు చేసిన సంగతి పాఠకులకు గుర్తుండే వుంటుంది. ఎన్టీఆర్ ఇంటి బాగోతానికి సంబంధించిన పూర్వాపరాలు ఇలా వున్నాయి.

తెలుగుదేశం అధినేత ఎన్టీ రామారావు రాజధానిలోని బంజారా హిల్స్ రోడ్డు నెంబరు 13 లో ప్లాను, పర్మిషను లేకుండా అడ్డదిడ్డంగా కడుతున్న ఇంటిని కూలుస్తామంటూ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషను నోటీసు ఇచ్చింది. అయితే ఎన్టీఆర్ మాత్రం తక్కువ తిన్నాడా ! కోర్టుకెళ్లి ' స్టే' ఉత్తర్వులు పట్టుకొచ్చాడు.

పార్టీ నిధుల కొరత కారణంగా ప్రస్తుతం వుంటున్న ఇంటిని అమ్మేస్తానని రామారావు ఆ మధ్య తెలివిగా పత్రికల్లో ప్రకటించాడు. ఇదంతా నిజమని నమ్మి, అన్న కష్టాలను తీర్చాలని తమ్ముళ్లు తమకు చేతనైనంత సమర్పించు కున్నారు. కానీ రామారావు ఇల్లు అమ్మక పోగా దండిన చందాల డబ్బుతో నెల

**చందాలు దండి కట్టబోతున్న ఇంటి ప్లాన్ అప్రూవల్ కోసం 'మూగ చెవిటి వారి ఆశ్రమం' అనే దొంగ పేరు పెట్టి పన్ను ఎగ్గొట్టేందుకు ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకొని ఇల్లు కూలకుండా కోర్టు నాశ్రయించి ఎన్టీరామారావు పరమ నీచంగా ప్రవర్తిస్తున్నారు!**

తిరక్కుండానే ప్రస్తుతం వుంటున్న ఇంటి ఎదురుగా అయిదంతస్తుల బిల్డింగ్‌కు బందరాయి వేశారు. బిల్డింగ్ ప్లానును మొక్కుబడిగా మున్సిపల్ కార్పొరేషనుకు సమర్పించాడు. అయితే ప్లాను అవక తవకల పుట్ట కావడంతో కార్పొరేషను వాళ్లు తిరుగు టపాలో వెనక్కు పంపారు. ప్లాను లేకపోయినా ఇల్లు కట్టడం మానకుండా తిరిగ్గా రామారావుకు నోటీసు ఇచ్చింది. అయితే ఈ మొత్తం చాలా ఎక్కువగా వుందని, దీంట్లో కొంత తగ్గించాలని రామారావు కార్పొరేషన్‌ను కోరాడు. దానిమీద నలభై వేలు తగ్గించి



ప్లాన్ అప్రూవల్ కాకుండానే అంతస్తు మీద అంతస్తుగా శరవేగంతో లేచి పోతున్నది.

మరో ప్లానును కార్పొరేషనుకు పంపారు. ఆ ప్లాను కూడా సక్రమంగా లేకపోవడంతో మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వలేదు. అయితే అప్పటికే సగం ఇల్లు పూర్తికావటంతో అపరాధ రుసుం కింద లక్షా ఎనభై నాలుగు వేలు కట్టమని కార్పొరేషను మిగతా మొత్తాన్ని కట్టమని కార్పొరేషను నిలదీసింది. లాభం లేదనుకున్న ఎన్టీఆర్ ప్లేటు ఫిరాయించి తాను కడుతున్న ఇల్లు ఛారిటబుల్ ట్రస్ట్ కార్యకలాపాలకు సంబంధించిందని, ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున మూగ, అంధ,

[illegible] 11 [illegible]



డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి గారి చేతుల మీదుగా రామానాయుడు జయంతి సన్మానం స్వీకరిస్తున్న ఆంధ్రజ్యోతి రెసిడెంట్ ఎడిటర్ ఐ. వెంకట్రావు, ప్రక్కన తూపిలి వనమాలి; సభలో ప్రసంగిస్తున్న ఇళ్లమంత్రి పసల పెంచలయ్య, గ్రిద్దలూరు సుందరరామయ్య

# జమీన్‌రైతుతో ప్రజల ఆత్మీయత ఆశ్చర్యకరం!

జమీన్‌రైతు స్థాపక సంపాదకులు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామా నాయుడు గారి జయంతి సభ 3 తేది ఆఫీసు ఆవరణంలోనే ముక్తసరిగా జరిగింది. రామానాయుడు గారి తర్వాత పత్రికను దాదాపు యాభైఏళ్లు అవిఘ్నంగా నడిపి, దానికి జీవము, జవము కల్పించిన శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి గారు లేకుండా

> పత్రికల పైన అధికారంలో వున్న వారి అదుపు పారిశ్రామిక సంస్థల నియంత్రణ పెరిగి పోవడం ఆందోళన కల్గిస్తూంది!

జరిగిన తొలి జయంతి ఇది. ఈ జయంతి సన్మానాలు ప్రారంభించింది ఆయనే. రామానాయుడు గారిపైన తనకున్న పూజ్య భావంతో, ఆయన స్మృత్యంకంగా ఏదో ఒక ప్రతిష్ఠాత్మక కార్యక్రమం నిర్వహించాలనే సంకల్పంతో 1974 లో ఈ సన్మాన పరంపర ప్రారంభించారు. నార్లతో మొదలు పెట్టి గత సంవత్సరం జూన్ 3 తేది మాలతి చందూర్ సత్కారం వరకు ప్రతి ఏటా తన చేతుల మీదుగానే ఈ సంభావన జరిపించారు. ఆంధ్ర దేశంలోని ప్రసిద్ధులైన పాత్రికేయ పెద్దలందరినీ సత్కరించడం ద్వారా ఈ అవార్డుకు ఒక ప్రతిష్ఠను, గౌరవాన్ని సంతరించి పెట్టారు. ఈరోజు జమీన్‌రైతు రామానాయుడు అవార్డు రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకమైన అవార్డుగా గుర్తింపు పొందిందంటే, అందుకు ప్రేరకులు, కారకులు రామమూర్తిగారే. ఆయన సంకల్పించిన కార్యాన్ని ఆయన లేకుండా జరపవలసి రావడం బాధా కరంగా వుణ్ణింది. కాని ఉదాత్తాశయంతో ప్రారంభించిన సత్సంప్రదాయాన్ని ప్రారంభకులు గతించారన్న చింతతో నిల్పడం కంటే, కొనసాగించడమే వారి ఆశయ సాఫల్యానికి కృషి చేయడమౌతుందనే ఉద్దేశ్యంతో శ్రీరామమూర్తిగారు లేని లోటు అడుగడుగునా మనసును గిలి పెడుతున్నా, ఈ ఏడాది జయంతి సన్మానాన్ని జరిపించాము.

ఈ ఏటి సన్మాన గ్రహీత- ఆంధ్రజ్యోతి దినపత్రిక హైదరాబాదు రెసిడెంట్ ఎడిటర్ శ్రీ ఐ. వెంకట్రావు. వెంకట్రావుగారు చేయి తిరిగిన రిపోర్టరు. రామానాయుడు అవార్డు అందుకుంటున్న రెండవ విలేఖరి ఆయన. ఇదివరలో యుఎన్ఐ సీతారాంగారు ఈ సన్మానం స్వీకరించారు. తక్కిన వారందరూ సంపాదకులే.

సన్మాన సభను ఇళ్లమంత్రి శ్రీ పసల పెంచలయ్య అధ్యక్షించారు. ఒక ఉద్యమంలో పుట్టిన పత్రిక, ఆ ఉద్యమం తర్వాత కూడా కొనసాగడం సామాన్య విషయం కాదు; జమీన్‌రైతుకే ఆ ఘనత దక్కింది అన్నారు పెంచలయ్య. శ్రీ రామమూర్తి గారు పినాకినీ తీరం చదువుతుంటే,

> రామానాయుడు జయంతిలో జర్నలిజం పోకడలపై ఆసక్తిదాయక ప్రసంగాలు!

రాజకీయాలు ఏ విధంగా నడుస్తున్నాయన్నదే కాకుండా, సమాజం ఏ విధంగా వుందన్న విషయమూ అర్థమయ్యేది; జమీన్‌రైతులో ఈ రోజు పినాకినీ తీరం లేకపోవడం పెద్ద లోటు. ఆ శీర్షికను తిరిగి పునరుద్ధరించాలి అన్నారాయన. హిందూలో జికె రెడ్డి వ్యాఖ్యలు, పూహాగానాల వలె ఆంధ్రజ్యోతిలో వెంకట్రావు గారి జోస్యాలూ నిజమౌతుంటాయి. వెంకట్రావు గారి ఉలుకు - పలుకు చదవని పాఠకులుండరు అని ప్రశంసించారు పెంచలయ్య గారు.

డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి గారు మాట్లాడుతూ, జమీన్‌రైతు స్థాపనకు వెంకట్రామా నాయుడు గారు ఎంత కష్టపడ్డారో, దాన్ని నడపడానికి శ్రీరామమూర్తి గారూ అంతే కష్ట పడ్డారు. జిల్లాలో జమీందారీ ఉద్యమానికి, స్వాతంత్ర్య ఉద్యమానికి కూడా జమీన్‌రైతు ఎనలేని సహకారం అందించింది. పత్రిక చదివితే పాఠకుడు చైతన్య వంతుడు కావాలి. జమీన్‌రైతు విశిష్టత అదే అన్నారాయన.

రామానాయుడు గారితోనే తెలుగు పత్రికలలో ప్రజల భాష వ్రాయడం ప్రారంభమైందని, కృష్ణా పత్రిక పండిత పండితుల భాషలో వుంటే, పల్లెటూరి యాస, భాషలతో పత్రిక నడిపి జర్నలిజంలో నాయుడు గారు ఒక నూతన వరవడిని సృష్టించారని చెప్పారు గోపాల రెడ్డి గారు.

అల్లూరు మాజీ శాసనసభ్యుడు శ్రీ గ్రిద్దలూరు సుందర రామయ్య మాట్లాడుతూ ఉద్యమస్ఫూర్తితో మొదలైన జమీన్‌రైతు, మారిన కాల పరిస్థితులలో ప్రజలకు మరింత చేరువ కావాలంటే, ప్రజలకు అవసరమైన ఏదో ఒక ఉద్యమాన్ని ప్రారంభించి, నడిపించాలని అభిలషించారు. వ్యాపార సరళిలో పత్రికలు నడిపితే, వాటిలో జీవం వుండదు. జమీన్‌రైతు ఎప్పటికీ ప్రజల పత్రిక గానే వుండి పోవాలని ఆకాంక్షించారాయన.

తర్వాత డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి గారి చేతుల మీదుగా శ్రీ వెంకట్రావు గారికి అవార్డు ప్రదానం, సన్మానం జరిగాయి.

శ్రీ వెంకట్రావు గారు సమకాలీన జర్నలిజం పోకడల పై సంక్షిప్తంగా, సూటిగా, ఆలోచనా స్ఫోరకంగా ప్రసంగించారు.

జమీన్‌రైతు స్థాపకులు వెంకట్రామా నాయుడు గారు పత్రికా రంగంలో ప్రవేశ పెట్టిన పోకడలను అనుసరించడానికి చాలా మంది ప్రయత్నించారు. కాని విఫలమైనారు. అనితర సాధ్యమైన శైలి ఆయనది. తర్వాత వచ్చిన శ్రీరామమూర్తి గారు అంత కంటే జనరంజకంగా పత్రిక నడిపారు. మూడు తరాలుగా వన్నె తరగకుండా ఈ పత్రికను ఎట్లా తేగల్గు తున్నారా అనేది నాకెప్పటికీ ఆశ్చర్యం కల్గించే విషయమే. ఆంధ్ర దేశంలో వున్నా అమెరికాలో వున్నా నెల్లూరీయులు జమీన్‌రైతు దొరకగానే చెరకు ముక్క దొరికినంత సంబర పడుతుంటారు. ఇంతటి అనుబంధం, ఆత్మీయత ప్రజలతో జమీన్‌రైతుకు ఏర ్రడ ద ం ఆశ్చర ్యవే ు ర ంగ హంగులూ లేవు. కాని జమీన్‌రైతులో జీవం వుంది. అందుకే అంతటి ఖ్యాతి. శ్రీరామమూర్తి గారి పినాకినీ తీరం చదువుతుంటే, పిల్ల తెమ్మెరలు పలుకరించి నంత ఉల్లాసంగా వుండేది.

పత్రికా ప్రపంచం ఇప్పుడు అనూహ్యంగా మారిపోయింది.

> యాజమాన్యాలలో వ్యాపార ధోరణి, విలేఖరులలో ఉద్యోగితత్వం శృతిమించి పత్రికా స్వేచ్ఛ సామాజిక దృక్పథం హరించుక పోతున్నాయి.

ఎలక్ట్రానిక్స్ విప్లవం సమాచార రంగంలో తెచ్చినన్ని మార్పులు, మరి దేనిలోనూ తేలేదనడం నిజం. ఒకప్పుడు పత్రికలు వ్యాపారంగా కాక, ఒక సిద్ధాంతం కోసం, ఒక ఉద్యమం కోసం లేదా సాహితీ పిపాసతో వస్తుండేవి. జాతీయోద్యమంలో ప్రతి గొప్ప వ్యక్తికీ ఒక పత్రిక వుండేది.

కాని ఈనాడు పత్రికలు వ్యాపార లంపటంలో పడిపోయాయి. టెలిఫోన్ చేయాలంటే బిల్లు కట్టలేమేమో నన్న భయంతో పత్రికలు నడిచిన రోజులు పోయి, కోటలో లాభాలార్జించే పరిశ్రమలుగా వృద్ధి చెందుతున్నాయి. ఆధునిక ఆంధ్రుల చరిత్రకు అర్థం పట్టిన ఆంధ్ర పత్రిక

కొంద 11 వ పేజీలో


**తోటమాలికి తెలుసు పూలమనసు!**
**విద్యావేత్తలకు తెలుసు బాలల మేధస్సు!!**

మీ చిన్నారుల కోసం ప్రత్యేకంగా ముస్తాబైంది

**చిల్డ్రన్స్ బుక్ సెక్షన్**

మీ పాఠశాలలకు, కళాశాలలకు వన్నె తెచ్చే యావద్భారత ఖ్యాతి గల ప్రచురణ సంస్థల పాఠ్య గ్రంధాలు, రెఫరెన్స్ బుక్స్, శాస్త్రీయమైన విద్యాసాధనాలు, ఎలక్ట్రానిక్ హాబికిట్స్, ఎడ్యుకేషనల్ ఎయిడ్ మీరు కోరిన విధముగా మీకందించే బాధ్యతను సవినయముగా స్వీకరిస్తున్నాము.

గ్రామ్స్: 'సాహితి' ఫోన్:25147

**న్యూ అనిల్ బుక్ సెంటర్** (ఎక్స్‌టెన్షన్ షోరూం)

ట్రంకురోడ్డు, నెల్లూరు.



**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు, శ్రీనివాస అగ్రహారం బైపాస రోడ్డుకు పడమరగా డోర్ నంబరు 16/1945 ఎడ్ల రేవు సంఘం సెంటర్‌లో పెమారు 8 అంకణముల మిద్దె యిల్లు, ఖాళీ స్థలం అమ్మబడును. వివరములకు

R. సత్యనారాయణ
16/605, సుబేదారుపేట రోడ్డు, నెల్లూరు
Phone : 22120

## నెల్లూరు వార్తల్లో
విలక్షణుడు

### మాగుంట ఆనం రాజీకి సిఎం సిద్ధం

మాగుంట, ఆనం వర్గాల మధ్య దావానలంలాగా విస్తరిస్తున్న రాజకీయ రభసకు స్వస్తి పల్కడం అవసరమని ముఖ్యమంత్రి చాలా తీవ్రంగా మందలించినట్లు వినికిడి. పెంచలకోన దేవస్థానం ధర్మకర్తల మండలి నియామక వివాదంపై తన దగ్గరకు వచ్చిన ఇరు వర్గాల వారినీ ఆయన ఈ విషయమై మందలించి, సర్దుబాటుకు మధ్యవర్తిత్వం నెరపడానికి సుముఖత వ్యక్తం చేశారట. ఆయనైనా పుణ్యం కట్టుకుంటే జిల్లాలో పార్టీ బాగు పడుతుంది.

### రాఘవ కాంప్లెక్స్‌లో అభిమానుల ఆగడం

రాఘవ సినీ కాంప్లెక్స్‌లో 8 తేది రాత్రి నాగార్జున అభిమానుల ఆకతాయితనం శృతి మించిపోయింది. హలోబ్రదర్ సినిమా 50 వ రోజు పండుగ కోసం అభిమానులంతా సెకండ్‌షోకి వచ్చారట. ఏదో ఒక పాట రిపీట్ చేయమని కేకలు, డ్యాన్సులు వేస్తూ రచ్చ చేస్తుండినారట. సుబ్బరామిరెడ్డి గారి కుమారుడు ఈ గలభా చూడలేక ఆ పాటను రిపీట్ చేసినందుకు ఆపరేటర్‌పైన చేయి చేసుకున్నాడట. అభిమానులు దానికి ఆగ్రహించి, అల్లరికి దిగి, సీట్లు గిట్లు కోసి పారేసి, అద్దాలు పగులగొట్టి, డౌన్ డౌన్ నినాదాలు చేసుకొంటూ వెళ్లారట. పోలీసు సమయానికి వచ్చి కూడా మౌనంగా చూస్తూ వుండిపోయినట్లుంది.

సినిమా తారల అభిమానులు ఇంత రౌడీయిజానికి దిగడం క్షమార్హం కాదు. సినిమా హాళ్లలో వీరి ఆగడాలు కఠినంగా అణచి వేయకుంటే థియేటర్ యజమానులకే కాదు - ప్రేక్షకులకూ ఇబ్బందే. పోలీసులు కఠినంగా వ్యవహరించడం అవసరం.

### ఎమ్మెల్యే ప్రసన్నకు కారు ప్రమాదం

స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారుడు, కోవూరు ఎమ్మెల్యే శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పెద్ద కారు ప్రమాదం నుంచి తప్పించుకొన్నారు. హైదరాబాదు నుంచి నెల్లూరుకు కారులో వస్తుండినప్పుడు 6 తేది రాత్రి 10 గంటల సమయంలో చిలకలూరిపేట దగ్గర ఎదురుగా వస్తుండిన ఒక లారీ వారి కారును గుద్దింది. అదృష్టవశాత్తు కారులోని వారందరూ క్షేమంగా బయట పడ్డారు. ప్రసన్నకు, భార్యకు మాత్రం స్వల్ప గాయాలు.

పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకొన్న ప్రసన్నకు మా అభినందనలు. ఎమ్మెల్యేలు కారులో అంతంత దూరం రాత్రి పూట ప్రయాణించడం మంచిది కాదు. రైళ్లుండగా ఎందుకంత శ్రమ?

### గ్యాస్ సిలిండర్లు వెంటనే ఇస్తారట

నెల్లూరు, కావలి, గూడూరు, వెంకటగిరి టౌన్‌లలో వినియోగదారులు డబ్బు చెల్లించి, వెంటనే గ్యాస్ సిలిండర్లు తీసుక వెళ్లడానికి కలెక్టర్ గారు ప్రత్యేక ఏర్పాటు చేశారు. డికె ఏజన్సీ, రెడ్డి అండ్ రెడ్డి కంపెనీలలో ఈ ఏర్పాటు వుంటుంది. హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారు కొండపల్లి ఫిల్లింగ్ ప్లాంట్ నుంచి అడిగినన్ని సిలిండర్లు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు నెల్లూరు జిల్లాకు బెంగుళూరు ప్లాంట్ నుంచి మాత్రమే సిలిండర్లు వస్తుండినాయి. ఈ ఏర్పాటు వల్ల బుకింగ్‌ల అవసరం లేదు. నేరుగా కంపెనీకి వెళ్లి డబ్బు చెల్లించి సిలిండర్ తెచ్చుకోవచ్చు.

ఈ ఏర్పాటు నిజంగా పనిచేస్తే కలెక్టర్ గారికి టౌన్‌లోని గృహిణులంతా థ్యాంక్స్ చెప్తారు.



నెల్లూరు చంద్రశేఖర రావు కుమార్తె కవిత, ప్రసాద్ ; వీరి వివాహం ఇటీవల నెల్లూరులో జరిగింది

### మహిళా కమీషన్ రాక

మహిళాభ్యుదయం కోసం ఏర్పాటు చేసిన జాతీయ కమీషన్ ఛైర్మన్ శ్రీమతి జయంత్ పట్నాయక్ 16 తేది నెల్లూరు సందర్శిస్తున్నారు. సారాయి ఉద్యమంలో మహిళల పాత్రను అధ్యయనం చేయడం ఆమె

కొరవ 8 వ పేజిలో



### ఉత్తరక్రియలు



పులిమి శివకోటారెడ్డి

## పులిమి శివకోటారెడ్డి గారు

25.5.94తేది బుధవారం

స్వర్గస్తులైరి వారి ఉత్తరక్రియలు 18.6.94 తేది శనివారం కోవూరులోని మా స్వగృహమునందు జరుగును.

భార్య: పి. సరస్వతి

కొడుకులు: పి. శశిధర రెడ్డి, పి. ఆదెపరెడ్డి — కోడళ్లు: పి. పద్మజ, పి. శోభ

కూతుర్లు: పి. సుగుణ, పి. స్వర్ణలత — అల్లుళ్లు: డా. పి. సీతారామిరెడ్డి, డా. పి. విజయరామిరెడ్డి

## శ్రద్ధాంజలి

మాకు మార్గదర్శి
మా అభివృద్ధికి కారకుడు

### డాక్టర్ పి. రఘురామిరెడ్డి గారు
(జ్యోతి నర్సింగ్ హోమ్ - వి.ఆర్.సి. సెంటర్)



పరమపదించి 11.6.94 తేదికి 2 సంవత్సరాలు గడిచాయి.

### ద్వితీయ వర్ధంతి

సందర్భంలో వారి పవిత్రాత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

పి. శ్యామలమ్మ, భార్య

కుమారులు - కోడళ్లు:
పి. జగదీష్‌రెడ్డి - మైథిలి
డా. పి. మహేష్‌రెడ్డి - గాయత్రి

కుమార్తె - అల్లుడు
డా. E. మాధవి - E. అరుణ్

## ఉచిత నేత్ర చికిత్సా శిబిరము

జ్యోతి నర్సింగ్ హోమ్
వి.ఆర్.సి. సెంటర్, నెల్లూరు

స్వర్గీయ
డా. పి. రఘురామిరెడ్డి గారి
ద్వితీయ వర్ధంతి సందర్భంగా

వారి కుమారుడు
**డా. పి. మహేష్‌రెడ్డి,**
M.S., D.O.M.S.,

మరియు

**డా. అమర్ అగర్వాల్**
(మద్రాస్)
M.S., F.R.C.S., F.C. OPHTH (Lon.)

వారి బృందంచే 11.6.94 తేది శనివారం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు కంటి పరీక్షలు, 12.6.94 తేది ఆదివారం అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితముగా జరుపబడును.

ఈ సదవకాశమును ప్రజలు ఉపయోగించుకోదలసినదిగా తెలియజేయడమైనది.

# ఇండో అమెరికన్ ట్రేడ్ ఫేర్ - 94 ఆహ్వానం

**Sponsored by: Federation Indo-American Associations (FIA) of Northern California, American Telugu Association (ATA), Indo American Chamber of Commerce**

## శాన్‌జోస్ - కాలిఫోర్నియా - అమెరికా (U.S.A.)

## 1994 జూన్ 29 నుండి జూలై 1 తేది వరకు



[illegible]



[illegible]



[illegible]

ఇండో అమెరికన్ ట్రేడ్ ఫేర్‌లో కొన్ని ముఖ్యాంశాలు:

- ☐ Current Government of India Policies & Procedures.
- ☐ Finance - Raising Capital & Venture Funds.
- ☐ State Government Presentations - Properties and Plans
- ☐ Computer Hardware and Electronics
- ☐ Power Generation
- ☐ Computer Software
- ☐ Agro Food Processing & Packaging
- ☐ Tele Communication
- ☐ Bio Technology
- ☐ Environmental
- ☐ Health Care

భారత ప్రభుత్వం వ్యాపార శృంఖలాలను త్రెంచి వేసింది. అమెరికాతో వ్యాపారం చెయ్యాలని, పరిశ్రమలను స్థాపించాలనే ఆకాంక్ష, ఉత్సాహం ఉన్నా మార్గం తెలియని వారెందరికో - ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న వారు, పరిశ్రమలు నడుపుతున్న వారు తమ వ్యాపారాభివృద్ధి చేసుకునేందుకు - అమెరికాలోని వ్యాపారస్థులు, పారిశ్రామికులు, నాన్ రెసిడెంట్ ఇండియన్స్, యునైటెడ్ స్టేట్స్ కామర్స్ డిపార్ట్‌మెంట్ వారితో మిమ్ము జతపరచి మీ కలలను నిజం చేసేందుకు ఉపకరిస్తుంది ట్రేడ్ ఫేర్.

1965 వెంకటేశ్వర యూనివర్శిటీ ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడు, గోల్డ్‌మెడలిస్ట్, 1969 లో అమెరికాలోని న్యూజెర్సీ, రట్గర్స్ యూనివర్శిటీలో డాక్టరేట్ పొంది అమెరికాలో 'డిఫెన్స్ ప్రొడక్ట్స్' తయారు చేసే ప్రముఖ పారిశ్రామిక వేత్త, 65 మంది ఇంజనీర్లు, ఎంతో మంది సిబ్బందితో అమెరికాలో ఐదు చోట్ల ఆఫీసులు వుండి పనిచేస్తున్న APEX Technology Inc సంస్థ అధ్యక్షుడు డా. పి. బలరామరెడ్డి గారు ఇండో అమెరికన్ ట్రేడ్ ఫేర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.

**ఆసక్తి గల వారందరూ వెంటనే సంప్రదించండి.**



[illegible]



[illegible]



[illegible]


**Dr. P. Balarama Reddy**
Convenor
22404 Liberty Bell Road,
Callabasas, CA91302,
Telephone: (818) 591 - 7969
Tele Fax: (818) 591 - 7970

**Dr. Ramesh Jopra**
**Kalathil Pappachan**
**Anjan Rojanala**
**Durvasulasastry**
Co - convners

**C.V. Subba Rao**
Co - ordinator in India
(Chief Executive - Udayam, Hyderabad)
Phone: (040) 666 999

**Prof. U.R. Rao**
**P. Ravindra Reddy**
**P.D. Kothari**
**M. Subbarama Reddy**
**N. Bhaskar Rao**
Advisory Committee in India

# "నా సినిమాలో అసభ్యతా?"

## మోహన్‌బాబు ఆశ్చర్యం

తాను ప్రధాన పాత్ర నిర్వహిస్తూ సమర్పించిన "అల్లరి పోలీసు" చిత్రంలో 'స్త్రీలు ఇష్టపడని దృశ్యాలు ఉన్నాయి' అని కొందరు దుష్ప్రచారం చేస్తున్నట్లు దిన పత్రికల కిచ్చిన ప్రకటనలలో మోహన్‌బాబు పేర్కొన్నారు. తెలుగింటి ఆడపడుచుల అభిమాన సోదరుణ్ణి. నా చిత్రంలో అసభ్యతకు చోటు ఇవ్వను' అని కూడా తెలియజేశారు. మరి 'ఆకు మధ్య పక్క పెట్టనా' అనే దాంట్లో అసహ్యత లేదా- అని ఒక ఆడపడుచు ప్రశ్నిస్తోంది. దీనికి మోహన్‌బాబు ఏం సమాధానం చెప్తారో? మొత్తం మీద ఇటీవల విడుదలైన మోహన్‌బాబు, బాబూమోహన్‌ల చిత్రాలు ప్రేక్షకులకు ఎంతో నిరాశ కలిగించాయి.

### పెళ్ళిళ్ళ సీజన్

రోజా తన వివాహం గురించి కొందరు పత్రికల వారికి ముందు చెప్పి, తర్వాత అలా తాను చెప్పనే లేదని ఖండించింది. దాదాపు 500 సినిమాలలో నృత్యాలు చేసిన జయమాలిని త్వరలోనే ఇల్లాలు కాబోతోంది. మధురై పోలీసు శాఖలో రైటర్‌గా పని చేస్తున్న పిఎల్ పార్థిబన్ అనే యువకునితో జూలై 19న వివాహం జరగబోతోంది. "మా పాపకు తగిన వరుడు కోసం

కొరవ 10 పేజీలో



గాండీవం చిత్రంలో బాలకృష్ణ

# ముద్దు వద్దన్న మీనా

"ఇటీవల మహేష్ భట్ హిందీ చిత్రంలో బుక్ చేయడానికి ముందు కథంతా వినిపించారు. ఒక సన్నివేశంలో పెదవుల చుంబనం వుంది. సారీ.. అది తీసేస్తే గాని మీ చిత్రంలో నటించను - అన్నాను"

అలాగే తీసేయడానికి ఒప్పుకున్నారు; నేను కాంట్రాక్ట్ మీద సంతకం పెట్టాను. వాళ్లు అది ఉపసంహరించుకోక పోతే, నేనా సినిమాలో చేసే దాన్ని కాను. నాకు తెలుగు, తమిళ చిత్రాలు ఉన్నాయి. హిందీ చిత్రం కోసం నేనెందుకు దిగజారాలి? అన్నది మీనా- ఇటీవల "రైల్వేకూలి" చిత్రం షూటింగ్‌లో కనిపించినప్పుడు.

### నంది అవార్డుల ప్రదానోత్సవం వాయిదా

జూన్ 8 తేదిగా నిర్ణయింప బడిన నంది అవార్డుల ప్రదానోత్సవం హఠాత్తుగా వాయిదా పడడంతో ఎన్నో ఊహాగానాలు చెలరేగాయి. సబ్సిడీలకు స్వస్తి చెప్పాలని పదవ ఆర్థిక సంఘం ఛైర్మన్ కెసిపంత్ ఇటీవల సూచించిన మేరకు ఎకాయెకిన ఈ నిర్ణయం తీసుకో బడిందేమోనని కొందరి అభిప్రాయం. అవార్డుల ఉత్సవం నాడు ముఖ్యమంత్రి సినిమా రంగానికి ప్రకటించే వరాలలో ఏమైనా మార్పులొస్తాయోనన్న సందేహం కల్గడం సహజమే. కార్యక్రమం వాయిదా పడడానికి కారణం పేర్కొనబడలేదు.

# మద్దెల పై పడి ఏడుస్తున్న రేలంగి!

"ఒక చిత్రం సూపర్ హిట్ అవడానికి ఏ ఏ అంశాలు ఉండాలో- అవన్నీ నేను డైరెక్ట్ చేసిన 'సుందరవదనా-సుబ్బలక్ష్మి మొగుడా' చిత్రంలో ఉన్నాయి కాని, కేబుల్, టివి, శాటిలైట్ టివీల మూలంగా థియేటర్‌కు జనం రావడం లేదు. ఈ విషయమై ప్రభుత్వం ఏ చర్య తీసుకోవడం లేదు". అని వాపోయాడట రేలంగి నరసింహారావు. ఆడలేక మద్దెలపై ఏడ్చినట్లు! అసలు బాబూ మోహన్‌ను హీరోగా పెట్టి వెరైటీ హాస్య చిత్రమై పోతుందా? ప్రయోగం అన్నాక దాని ఫలితాలు రెండు రకాలుగానూ ఉంటాయి. దానికి ఇతరులను ఆడిపోసుకోవడం దేనికి? ఇంతకీ, కథలో కొత్తగా పస లేనప్పుడు వెరైటీ చిత్రం తీయడం ఎలా సాధ్యం? మొత్తం మీద బాబూ మోహన్ హీరోగా వచ్చే ఈ చిత్రం అపజయం పొందాలని కొందరు కుర్రకారు హీరోలు దేవుళ్ళకు మొక్కుకున్నారట. కనక, వీళ్ళదే విజయం!

### "అల్లరోడు"లో అల్లరిపాట

రాజేంద్రప్రసాద్, సిల్క్ స్మితలపై చిత్రీకరించ బడిన భువన చంద్ర వ్రాసిన గీతం:

అతను: నీ అమ్మ ఏ పూజచేసి నిను కన్నదో!

నీ అబ్బ ఏం పెట్టి నిను పెంచెనో

ఆమె: ఓ రబ్బ .. కాకాలు మాని కథ చెప్పయ్యా.

పందిట్లో బాకాలు ఊది పస చూడయ్యో

అతను: చనువిస్తే రవ్వంత పుట్టిస్తా కేరింత

ఆమె: వచ్చావోయ్ రాంపండూ! ఇస్తేలె జాంపండూ!

అతను: జరుగు జరుగు ఇంకాస్త ముందుకు!

ఆమె: ఒరుగు ఒరుగు ఇంకాస్త పైపైకి

చిత్రసీమలో మనుగడ కోసం సినీ కవులు అసభ్యంగా వ్రాయడంలో ఎంతగా పోటీ పడుతున్నారో?

### జన్మదినోత్సవాలు

ఇటీవల శతదినోత్సవాలు జరుగలేదు గాని, దాసరి నారాయణరావు, కె. రాఘవేంద్రరావు, కృష్ణ, బాలకృష్ణ జన్మదినోత్సవాలు భారీ ఎత్తున జరిగాయి. హీరోల జన్మదినోత్సవాలకి అభిమానులు ఎక్కువ సంఖ్యలో విచ్చేశారు.


## సంఘమిత్ర హైస్కూలు జూనియర్ కాలేజి

సంఘమిత్ర నగర్, భక్తవత్సల నగర్, నెల్లూరు ☎ : 24525, 24311.

**స్కూల్**

**L.K.G. to 10th (E.M. - T.M.)**

క్లాసులు ప్రారంభం: **6.6.94**

**కాలేజి**

**M.P.C., Bi.P.C., C.E.C., H.E.C., M.E.C., (E.M. & T.M.)**

**ప్రత్యేకతలు**

+ అనుభవము, అంకిత భావము ప్రావీణ్యముగల ఉపాధ్యాయులచే శిక్షణ
+ ప్రశాంతమైన వాతావరణములో విశాలమైన క్లాసు రూములు.
+ అన్ని వసతులతో కూడిన హాస్టల్ సౌకర్యము
+ ప్రతి సబ్జెక్టుకు ఒక లెక్చరర్ ఏర్పాటు

## జూనియర్ ఇంటర్ అడ్మిషన్లు జరుగుచున్నవి

కరెస్పాండెంట్: జి. లీలావతి, B.Sc., M.A., B.L., B.Ed.,

# I.P.E. - 94 STUDENTS WHO HAVE SECURED 75% AND ABOVE (DISTINCTION)

1. SUDARSAN MUKUNDAN — Marks: 936 (M.P.C.) H.T. No. 541705
2. PRADEEPP KUMAR REDDY. B — Marks: 925 (M.P.C) H.T. No. 541709
3. SURESH. V — Marks: 920 (M.P.C.) H.T. No. 541745
4. YAMINI VARADAN — Marks: 914 (M.P.C). H.T. No. 541752
5. MANEERA. J — Marks: 903 (Bi.P.C) H.T. No. 541848
6. SUNEETHA. S. — Marks: 893 (M.P.C.) H.T. No. 541744
7. SESHAGIRI BABU.K.V. — Marks: 878 (M.P.C.) H.T. No. 541731
8. MOHAN KRISHNA. V. — Marks: 870 (M.P.C.) H.T. 541704
9. SLRIREEN SHABANA M.J. — Ma: 867 (M.P.C) H.T. No. 541734
10. HIMAJA. V. — Marks: 854 (M.P.C). H.T. 541842
11. BINDU SRILATHA — Marks: 852 (M.P.C.) H.T. No. 541672
12. VENKATESWARA RAO. K. — Marks: 852 (M.P.C.) H.T. No. 541672
13. ARCHANA B. — Marks: 849 (Bi.P.C.) H.T. No. 541830
14. SHANTHI. C. — Marks: 847 (M.P.C) H.T. No. 541727
15. DEEPA. K. — Marks: 845 (M.P.C.) H.T. No. 541688
16. RAJENDRA PRASAD. B. — Marks: 845 (M.P.C.) H.T. No. 541660
17. DEEPSRI. P. — Marks: 842 (M.P.C) H.T. No. 541689
18. SRINIVASULU G. — Marks: 839 (M.P.C.) H.T. No. 541667
19. RAVI U.V.N — Marks: 838 (M.P.C.) H.T. No 541719
20. KAVITHA KIRAN CH. — Marks: 838 (Bi.P.C.) H.T. No. 541711
21. PRAVEEN KUMAR V. — Marks: 837 (M.P.C.) H.T. No. 541711
22. VENKATARAMANAI V. — Marks: 834 (M.P.C.) H.T. No. 541717
23. ANIL KUMAR R. — Marks: 833 (Bi.P.C.) H.T. No. 541873
24. SURESH BABU CH. — Marks: 829 (M.P.C.) H.T. No. 541746
26. HARITHA K. — Marks: 825 (Bi.P.C.) H.T. No. 541841
27. SHYAM SUDHEER P. — Marks: 824 (Bi.P.C.) H.T. No. 541900
28. GOWTHAM D. — Marks: 819 (M.P.C.) H.T. No. 541691
29. VISHNU KANTH T. — Marks: 818 (M.P.C.) H.T. No. 541750
30. UMAMAHESWARI K. — Marks: 816 (M.P.C.) H.T. No. 541875
31. REKHA LAKSHMI I. — Marks: 814 (M.P.C.) H.T. No. 541721
32. GIRISH N. — Marks: 813 (Bi.P.C.) H.T. No. 541837
33. SUDHAKAR T. — Marks: 811 (M.P.C.) H.T. No. ,541738
34. RAJINI V. — Marks: 803 (M.P.C.) H.T. No. 541856
35. VAMSI KRISHNA S. — Marks: 803 (M.P.C.) H.T. No. 541747
36. NANDITA RADHA S. — Marks: 803 (M.P.C.) H.T. 541712
37. VEDAVYAS V. — Marks: 801 (M.P.C.) H.T. No. 541898
38. SARASCHANDRA P.S. — Marks: 800 (Bi.P.C.) H.T.No. 541809
25. GAYATHRI LALASA M. — Marks: 827 (Bi.P.C.) H.T. No. 541881
39. SRIMANNARAYANA K.S. — Marks: 795 (M.P.C.) H.T. No. 541736
40. SUMAN KUMAR T. — Marks: 795 (M.P.C.) H.T. No. 541742
41. SUMANTH T. — Marks: 795 (M.P.C.) H.T. No. 541743
42. DAYAKAR T. — Marks:: 792 (M.P.C.) H.T. No. 541646
43. YUGANDHAR REDDY K. — Marks: 792 (Bi.P.C.) H.T. No. 541872
44. RAMACHANDRA REDDY M. — Marks: 791 (Bi.P.C.) H.T. No. 541858
45. JAYASREE M. — Marks: 788 (Bi.P.C.) H.T. No. 541846
46. PRAVEEN KUMAR D.N.V. — Marks: 788 (M.P.C.) H.T. No. 541680
47. SUMAN KUMAR CH. — Marks: 786 (Bi.P.C.) H.T. No. 541882
48. SARAVANA KISHORE K. — Marks: 785 (M.P.C.) H.T. No. 541728
49. RANGANATH BABU P. — Marks: 785 (M.P.C.) H.T. No. 541718
50. SHANTHI D.K. — Marks: 783 (Bi.P.C.) H.T. No. 541861
51. JAYAPRAKASH G. — Marks: 779 (Bi.P.C.) H.T. No. 541845
67. VANI S. — Marks: 763 (M.P.C.) H.T. No. 541671
52. MURALIKRISHNA T. — Marks: 779 (Bi.P.C.) H.T. No. 541849
53. RAMESH G. — Marks: 778 (Bi.P.C.) H.T. No. 541799
54. PRAVEEN KUMAR CH. — Marks: 776 (Bi.P.C.) H.T. No. 541852
55. VENKATA SUDHEER V. — Marks: 776 (M.P.C.) H.T. No. 541739
56. SRI HARISHA P. — Marks: 775 (M.P.C.) H.T. No. 541735
57. SUNEEL KLB. — Marks: 773 (M.P.C.) H.T. No. 541669
58. KALYANI M. — Marks: 769 (Bi.P.C.) H.T. No. 541843
59. HIMABINDU P. — Marks: 769 (Bi.P.C.) H.T. No. 541843
60. VENKATA SATISH BABU K. — Marks: 768 (M.P.C.) H.T. No. 541662
61. SARITHA B. — Marks: 768 (M.P.C.) H.T. No. 541862
62. RAMACHANDRA REDDY P. — Marks: 767 (Bi.P.C.) H.T. No. 541801
63. SOBHARANI T. — Marks: 767 (Bi.P.C.) H.T. No. 541880
64. RAMA KISHORE G. — Marks: 765 (Bi.P.C.) H.T. No. 541859
65. SOWMYA V. — Marks: 764 (Bi.P.C.) H.T. No. 541866
66. NIRMALA P. — Marks: 763 (Bi.P.C.) H.T. No. 54179
68. HARI KRISHNA M.V. — Marks: 763 (M.P.C.) H.T. No. 541694
69. APARNA Y. — Marks: 762 (Bi.P.C.) H.T. No. 541879
70. PRASANNA LATHA M. — Marks: 760 (Bi.P.C.) H.T. No. 541797
71. RAJITHA D. — Marks: 758 (M.P.C.) H.T. No. 541857
72. ARUNA K. — Marks: 758 (M.P.C.) H.T. No. 541687
73. SRINIVASAN S. — Marks: 756 (M.P.C.) H.T. NO. 541737
74. LAVANYA L. — Marks: 755 (Bi.P.C.) H.T. No. 541804
75. GOWRI S. — Marks: 754 (M.P.C.) H.T. No. 541690

**CONGRATULATIONS**
**STAFF AND STUDENTS**

## Dr. C.V. RAMAN JUNIOR COLLEGE

(RECOGNISED BY THE GOVT . OF A.P)

SARASWATHI NAGAR, NELLORE - 524 003. PH: 28977

## డా. సి.వి. రామన్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల

(CO - EDUCATION)

25-1-532, 4వ మైనరోడ్డు, జెడ్.పి. కాలని, పొదలకూరు రోడ్డు, నెల్లూరు -4.

విద్యారంగంలో విశేష
స్థానాన్ని పొందిన
డా. సి.వి. రామన్
విద్యా సంస్థల
యాజమాన్య ఆధ్వర్యంలో
1994 - 95 విద్యా సంవత్సరం
నుండి ప్రారంభం.

వివరములకు

డా. సి.వి. రామన్ జూనియర్
కళాశాల
సరస్వతి నగర్, నెల్లూరు -3.
ఫోన్: 28977

డా. సి.వి. రామన్ రెసిడెన్షియల్
జూనియర్ కళాశాల
25-1-532, 4వ మెయిన్ రోడ్డు, 4వ క్రాస్ రోడ్,
జెడ్.పి. కాలని, నెల్లూరు -4. ఫోన్: 24960

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,